నేటి
# ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

గురువారం 06, జూన్ 2024 పేజీలు: 04

### నేటి ఫోకస్ డిజిటల్ న్యూస్ రాష్ట్ర కోఆర్డినేటర్ జన్మదిన వేడుకలు



వివరాలు 02లో..

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని, ఇన్‌ఛార్జి ఝాన్సీరెడ్డికి
# సీఎం రేవంత్ అభినందనలు

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్) -జూన్ 05:

వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుని అత్యధిక మెజార్టీతో గెలిచిన కడియం కావ్య అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ మంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పాలకుర్తి నియోజకవర్గం సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డిలతో సీఎం రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను మిగతా 2లో..





## శ్రీ గణేష్ గెలుపు నియోజకవర్గ
# అభివృద్ధికి మలుపు..

- శ్రీ గణేష్ గెలుపు పట్ల జెపి యువసేన సభ్యులు సంబరాలు
- ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీ గణేష్‌కు జేపీ యువసేన సభ్యులు శుభాకాంక్షలు
- జంపన ప్రతాప్ ను ఘనంగా సన్మానించిన జెపి యువసేన సభ్యులు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 5:

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ భారీ మెజారిటీతో గెలవడానికి, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్ ఎంతో కృషి చేశారని, జంపన్న ప్రతాప్ యువసేన అధ్యక్షులు జంపన్న రాజేష్, సభ్యులు వరప్రసాద్, పవన్, క్రాంతి తెలిపారు. శ్రీ గణేష్ గెలుపు సందర్భంగా బోయిన్ పల్లి లోని జంపన్న ప్రతాప్ ఇంటి దగ్గర, అంబేద్కర్ భవనం సంజీవయ్య కాలనీలలో, ఘనంగా సంబరాలు చేసుకున్నారు. మిగతా 2లో..







## శ్రీ గణేష్ గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు

(మొదటిపేజీ తరువాయి..)

ఈ సందర్భంగా జేపీ యువసేన సభ్యులు మాట్లాడుతూ... ప్రజా సేవకుడు అనునిత్యం ప్రజలలో ఉండే వ్యక్తి, కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అని విధాలుగా అభివృద్ధి చెయ్యాలనుకునే శ్రీ గణేష్ గెలవడం పట్ల జేపీ యువసేన సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ గణేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, గణేష్ గెలుపుకు ఎంతో కృషి చేసిన జంపన ప్రతాప్‌ను మర్యాదపూర్వ కలిసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

**నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శ్రీగణేష్..**

నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించడానికి ఎంతో కృషి చేస్తున్న శ్రీ గణేష్ గెలుపు కంటోన్మెంటు అభివృద్ధి వైపు పరిగెడుతుందని, ఎమ్మార్పీఎస్ నేత ఇటుక గోపి, కొంపెల్లి శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎలక్షన్ కౌంటింగ్ ఏజెంట్ గా ఉంటూ, విజయోత్సవ ర్యాలీ చివరి వరకు ఉండి, కార్యక్రమాలను దిగ్విజయం చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేపీ యువసేన సభ్యులు శ్రీనివాస్, గణేష్, రవి, బాలకృష్ణ, లక్ష్మణ్, సత్యనారాయణ, దుర్గాలాల్, పవన్, శశాంక్, దేవేందర్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.




## నేటి ఫోకస్ డిజిటల్ న్యూస్ రాష్ట్ర కోఆర్డినేటర్ జన్మదిన వేడుకలు

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ జూన్ 05:**

నేటి ఫోకస్ డిజిటల్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ చారకొండ వెంకటేష్ జన్మదిన వేడుకలను అచ్చంపేట ప్రెస్‌క్లబ్‌లో అచ్చంపేట నియోజకవర్గం మీడియా మిత్రులు కలిసి జన్మదిన వేడుకలు చేయడం జరిగినది వేడుకల్లో కేక్ కట్ చేయించి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ వారు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సుధాకర్, సీనియర్ పాత్రికేయులు రావుఫ్, దిశా ఇన్చార్జి లక్ష్మీపతి, ఏబీఎన్ టీవీ రిపోర్టర్ రవి, ఆంధ్రప్రభ ఇన్చార్జి లక్ష్మీనారాయణ, ఫోకస్ టీవీ రిపోర్టర్ ఆర్.భరత్ తదితరులు పాల్గొన్నారు.









## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని, ఇంచార్జి ఝాన్సీ రెడ్డికు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు

(మొదటిపేజీ తరువాయి..)

అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఎంపీగా గెలిచిన కడియం కావ్యను సత్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కావ్యను ముందుండి నడిపించి మండు టెండను సైతం లెక్కచేయకుండా సుడిగా లిలా నియోజకవర్గం, గ్రామాల వారిగా పర్యట నలు చేస్తూ ప్రచారం నిర్వహించి కార్యకర్తలను కార్యోన్ముఖులను చేసి ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అత్యధిక మెజార్టీ అందించి పోరాటాల గడ్డ కాకతీయుల అడ్డా వరంగల్ ఖిల్లా పై విజయ బావుట ఎగరవేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిలను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.

## భూమి ఎడారీకరణను నిరోధిద్దాం! పర్యావరణాన్ని కాపాడుదాం..!!

### - మాజీ శాస్త్రవేత్త, ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ కె.బాబురావు పిలుపు




**మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 5:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5) సందర్భంగా హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం (హైదరాబాద్ జిందాబాద్) ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ లోని లవ్ హైదరాబాద్ వద్ద జరిగిన మానవహారం కార్యక్రమంలో మాజీ శాస్త్రవేత్త డాక్టర్ బాబురావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. "సేవ్ హుస్సేన్ సాగర్-సేవ్ హైదరాబాద్" అనే నినాదంతో మానవహారం నిర్మించి, నినాదాలు ఇచ్చారు. డాక్టర్ బాబురావు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి "మనభూమి - మన భవిత" అనే నినాదంతో భూమి ఎడారీకరణను నిరోధించాలని, భూమిని కాపాడాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చిందని అన్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో ఎడారీకరణ 23% గా ఉండి, పెరుగుతున్న పరిస్థితి ఉందని, దీనిని నిరోధించాల్సిన అవసరం చాలా ఉన్నదని అన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ అవసరాల కోసం విచ్చలవిడిగా థర్మల్ ప్లాంట్లను ప్రోత్సహించిందని ఫలితంగా పర్యావరణానికి తీవ్ర విఘాతం ఏర్పడిందని, దీనిని సమీక్షించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ సమీక్షను ఆర్థిక దుర్వినియోగం అనే ఆర్థిక కోణంలోనే చూస్తున్నదని, పర్యావరణ కోణంలో కూడా పరిశీలన జరగాలని కోరారు. హైదరాబాద్ నగరాన్ని ఫార్మా హబ్ గా మార్చి పెట్టుబడుదారుల లాభాల కేంద్రంగా చూస్తున్నారని, కానీ పర్యావరణపరంగా తీవ్ర ప్రమాదంలో మన నగరం ఉన్నదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకించి దేశంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ఇవి ఇలాగే పెరిగితే 2030 నాటికి మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతోందని హెచ్చరించారు. సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ హుస్సేన్ సాగర్ ప్రారంభంలో మంచి నీటి సాగర్ గా ఉండేదని, ఈరోజు కాలుష్య కేంద్రంగా తయారైందని పారిశ్రామిక వ్యర్థాలు ముఖ్యంగా ఫార్మా వ్యర్థాలు దీనిలోకి వదు లుతున్నారని, దానిని అరికట్టాలని కోరారు. కెసిఆర్ ప్రభుత్వం హుస్సేన్ సాగర్ ను ప్రక్షాళన చేసి మంచినీటి కొలనుగా కొబ్బరినీరులా సాగర్ నీటిని మారుస్తామని ప్రగల్భాలు పలికారని ఆచరణలో కొబ్బరిలా హుస్సేన్ సాగర్ ను భక్షించారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం మూసితోపాటు హుస్సేన్ సాగర్ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో "మనభూమి - మన భవిత" అనే ఐక్యరాజ్యసమితి నినాధాన్ని ప్రతిబింబించేలా చేసిన "భూగోళం చిహ్నం" ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి కే.వీరయ్య అధ్యక్షత వహించగా, ఎం.శ్రీనివాసరావు వందనం సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిందాబాద్ నగర నాయకులు మల్లం రమేష్, పి. శ్రీనివాస్, మోహన్, సైదులు, సుకుమార్, రాజమౌళి, అస్మిత, సంగీత, మాధవి, శ్రీవల్లి, గోపాల్, నర్సింగ్ రావు, రమేష్, రఘు, మల్లయ్య, బాబు పాల్గొన్నారు.





# మల్లు రవి గెలుపు పట్ల జ్యోతినాయక్ తండా కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

- కాంగ్రెస్‌కి ఓటేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ డిప్యూటీ సర్పంచ్ సాయి రాథోడ్

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ జూన్ 05:**

కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం కృషిచేసిన అదేవిధంగా ఓటు వేసిన జ్యోతి నా యక్ తండా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ జ్యోతి నాయక్ తండా గ్రామ విభాగము తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మా జీ డిప్యూటీ సర్పంచ్ సాయిరాథోడ్ అదేవిధంగా మల్లు రవి గెలవడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి వారి సంతో షాన్ని వ్యక్తం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ యువ నాయకులు కృష్ణకాంత్ తిరుపతి గణేష్ నరేష్ మోతి లాల్ సురేష్ మల్లేష్ తిరుపతి మోహన్ పాల్గొన్నారు.

# మల్లు రవి గెలుపునకు కృషి చేసిన కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు

- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరే రేణయ్య

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, జూన్ 05:**

నాగర్ కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవినీ అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు అచ్చం పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నన్నరు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లో బిజెపి బీఆర్ఎస్ కలిసి ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా ప్రజలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మద్ద తుగా నిలవడం ఎంతో సంతోషకరం అన్నారు. నాగర్ కర్నూ ల్ పార్లమెంట్ అభ్యర్థిని తన భుజస్కంధాలపై వేసుకొని నిరం తరం రాత్రి పగలు తేడా లేకుండా కృషి చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అచ్చంపేట శాసనసభ్యుడు డాక్టర్ వంశీకృ ష్ణ, సిబియం ట్రస్ట్ చైర్మన్, అమ్రాబాద్ జెడ్పిటిసి డాక్టర్ అనురాధకు ప్రత్యేక ధన్యవాదా లు తెలిపారు. మా అచ్చంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మహిళ లు, యువకులు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మల్లు రవిని అఖండ మెజార్టీతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## నల్లమల్ల నిరుపేద ప్రజలకు బాసటగా

# మెగా సర్జికల్ క్యాంప్

- ప్రత్యేక వైద్య బృందంతో ఒక్కరోజే 77 సర్జరీలు
- విజయవంతంగా కొనసాగుతున్న అచ్చంపేట ఏరియా హాస్పిటల్ ఉచిత సర్జికల్ క్యాంపు
- 1400 పైచిలుకు రిజిస్ట్రేషన్ నమోదు
- ఏరియా సూపర్నెంట్ అధికారి ప్రభు వెల్లడి
- ఎమ్మెల్యేగా ఉంటూ డాక్టర్ వృత్తిలో ప్రజలకు సేవలు
- సర్జరీలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్ జూన్ 05:**






నల్లమల్ల నిరుపేదలకు అచ్చంపేట పట్టణంలో నిర్వహిస్తున్న మెగా సర్జికల్ క్యాంప్‌కు ప్రజలు వైద్యంతో బాధపడుతున్న వారు ముందుకొచ్చి వివి ధ రోగాలతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులు ఆపరే షన్లు చేసుకోవడానికి బుధవారం క్యూలు బుధ వారం అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా 100 పడకల ఆసుపత్రిలో దాదాపు నా 1400 మంది వివిధ ఆరోగ్య సమస్యల తో బాధపడుతున్న వారు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని ఏరియా సూపర్నెంట్ ప్రభువు ఈ మెగా సర్జికల్ కార్యక్రమా న్ని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దగ్గర ఉండి అనంతరం వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి మొదటిరోజు 77 మందికి ఆపరేషన్లు చేసి ఎమ్మెల్యేగా కొనసాగుతూ వైద్యంలో ప్రజలకు సేవ లు అందిస్తున్నందుకు ప్రతి ఒక్కరు హర్షధ్వనాలు వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్నం సమయంలో ఎమ్మె ల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విలేకర్ల సమావే శంలో మాట్లాడుతూ.. నా నల్లమల్ల ప్రాంత ప్రజల కు ప్రభుత్వం ద్వారా ఉచిత వైద్యం అందాల సంక ల్పంతో ఈ మెగా సర్జికల్ క్యాంపు ఏర్పాటు చేయ డం జరిగిందని తెలిపారు. ఎవరికైనా అచ్చంపేట పట్టణంలో మెరుగైన చికిత్స రూపంలో సీరియస్ గా ఉంటే తక్షణమే గాంధీ, ఉస్మానియా ప్రభుత్వ దావకారులకు రిఫర్ చేయడం తో పాటు ఉచిత ంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంపుకు వచ్చిన వారికి ప్రతి ఒక్కరికి వుందం సమస్యల తో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి టెస్టులు చేయడం జరుగుతుందన్నారు. వారి వ్యాధులు బట్టి ప్రత్యేకంగా వైద్య బృందంతో ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరు కూడా నిరుత్సాపడకుండా వచ్చిన ప్రతి ఒక్క రికి వైద్యం అందే విధంగా చూడాలని వైద్యులకు సూచించడం జరిగింది. ప్రభుత్వ ఏరియా ఆసు పత్రిలో అన్ని వైద్య సదుపాయాలకు సంబంధించిన పరికరాలను అందుబాటులో ఉంచే విధంగా ఆరోగ్యశాఖ మంత్రి తో మాట్లాడి అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నా ప్రాంత ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోసం ఎంత దూరమైనా వెళ్తానని గుర్తు చేశారు. ఈ సర్జికల్ క్యాంపు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకునేందుకు అచ్చంపేట పట్టణానికి తండోపతండాలుగా తరలివచ్చారు. స్వయం గా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ దగ్గరుండి పలువురికి ఆపరేషన్లు చేయడం జరిగింది. వచ్చిన పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏరియా ఆసుపత్రిలో అన్ని వసతులు సమకూర్చడం జరిగిందని సూపర్నెంట్ ప్రభువు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వైద్యాధికారి సుధాకర్ లాల్ వచ్చి హాస్పిటల్ లో అన్ని పరిసర ప్రాంతాలను సందర్శించారు. వచ్చిన ప్రతి పేషెంట్ కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుధాకర్ లాల్, ఏరియా ఆస్పత్రి సూపర్నెంట్ ప్రభు, వైద్య బృందం, స్టాఫ్ నర్స్, వైద్య సిబ్బంది, గ్రామాల ప్రజలు, రోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.










# పంట సాగు విధానంపై రైతులకు అవగాహన

## – ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జూన్ 05:**

వర్షాకాల సీజన్లో రైతులు పంట పొలాల్లో ఏ విధంగా విత్తనాలు వేసుకోవాలి అధిక దిగుబడి ఏ విధంగా వస్తుందని విషయంపై రైతులకు సంపూర్ణంగా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. బుధవారం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో ని రైతు వేదికలో రైతులకు వ్యవసాయ విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పార్టీ లీడర్ షాపులను తనిఖీ చేయడం జరిగింది. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న బ్రాండెడ్ విత్తనాలను మాత్రమే అమ్మాలని, పులి విత్తనాలను రైతులకు అమ్మినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేస్తూ, ఫర్టిలైజర్ షాప్ లను సీజ్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. రైతులకు ఏ విత్తనాలు ఇస్తున్నారు. ఎంత ధరకు రైతులకు ఇస్తున్నారనే విషయంపై సంపూర్ణంగా రసీదులపై రాసి ఇవ్వాలని తెలిపారు. రైతులను మోసం చేస్తుందని తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మన్ననూర్ ఎస్ ఓ, రైతులు ప్రజలు పాల్గొన్నారు. ఈరోజు మన్ననూరులో రైతు సోదరులకు వానాకాలంలో సాగు చేసే పంటల విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతు సోద టురులకు వివరించడం జరిగింది. అదేవిధంగా విత్తనం దుకాణాలను SEED SALES OUTLET తనిఖీ చేయడం జరిగింది. విత్తన డీలర్లు రైతులకు బ్రాండెడ్ విత్తనాలను మాత్రమే అమ్మాలని, అదేవిధంగా రైతులకు తాము తీసుకున్న విత్తనాలకు రసీదులను కచ్చితంగా ఇవ్వాలని తెలియజేయడం జరిగింది.

## చెట్లు నాటడమే భవిష్యత్ తరానికి

# మనమిచ్చే చక్కని ఆరోగ్యం..

**తొర్రూర్, (నేటి ఫోకస్న్యూస్)–జూన్ 05:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో విఆర్ ఎంఎస్ వాలంటరీ సర్వీస్ అధ్యక్షులు దారం కుమారస్వామి పలు చోట్ల మొక్కలు నాటుతూ పట్టణ ప్రజల చేత నాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోటార్ వెహికల్స్, పరిశ్రమల నుంచి వచ్చే పొల్యూషన్ తో పరిసర ప్రాంతాలంతా పచ్చదనాన్ని కోల్పోయి కాలుష్య వాతావరణం నెలకొనడంతో మనిషి మనుగడకే ముప్పు ఏర్పడిందని అన్నారు. వంద సంవత్సరాలు బ్రతకాల్సిన సగటు మనిషి రోగాల బారిన పొడి ఎప్పుడు ఎలా మరణిస్తాడొ తెలియని పరిస్థితి సమాజంలో నెలకొందన్నారు. మన పూర్వీకులు భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యాన్ని అందించేందుకు చెట్లు నాటే కార్యక్రమాన్ని మొదలుపెట్టి చక్కని ప్రశాంత పచ్చదనం నెలకొల్పి వంద సంవత్సరాలు, ఆ పైన కూడా బ్రతికి నిరూపించారని అన్నారు. ప్రస్తుత సమాజంలో మనిషి మనుగడ వ్యాపార దృక్పథంపై పడి, పండించే పంటలో క్రిమిసంహారక మందులు వాడి పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వెహికల్, పరిశ్రమల నిర్వహణలో విపరీతమైన కాలుష్యం ఏర్పడి సగటు మనిషి ఆరోగ్యానికి తూట్లు పొడిచే పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా సమాజం బాగుండాలంటే. పచ్చదనం పర్యావరణం ప్రతిబింబించేలా మనమంతా కార్యోన్ముఖులమై చెట్లు నాటి, నాటించేలా చేసి ప్రతిరోజు ఐదు మొక్కలకు నీరు పోసిన తర్వాతనే అన్నం తినాలి అని ఒక దీక్షగా ముందుకు సాగాలని కొంతమందికి అవగాహన కల్పించడం జరిగింది. అంతేకాకుండా ఇప్పుడు మనం నాటిన మొక్కలే భవిష్యత్తులో మనుమలు మనుమలాండ్రు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఇప్పటినుండే మనం చేస్తూ వాళ్ళతో చేయించాలని కోరారు. ఇప్ప టికే చెట్టు లేక 47 నుండి 50 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నెలకొనడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు పుట్టినరోజు లేదా పెళ్లి రోజులలో తప్పకుండా ప్రతి ఒక్క రు మొక్కను నాటాలి ఈ కార్యక్రమా న్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో వారంతా అభినందనలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారని అన్నారు. ఇప్పటికైనా చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టక పోతే ఎండ తీవ్రత, నీటి ఎద్దడి ఇంకా పర్యావరణ కాలుష్యాకి గురై చర్మ వ్యాధులు, ఎరుపు బొగ్గ వ్యాధుల బారిన పడి ప్రజలు అనారోగ్యానికి గురవుతారని అన్నారు. మేము చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పాటిస్తూ పర్యావరణం పచ్చదనం కోరుకుంటూ ముందుకు వచ్చి మమ్మల్ని సంప్రదిస్తే వారి పెళ్లి రోజు, పుట్టినరోజు కానీ, ఇంకా ఏ అకేషన్స్ కైనా మమ్మల్ని సంప్రదిస్తే మేము వారికి చేయూతనందించి అందించి మొక్కలను అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.













# కొనసాగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

- ఫలితం వెలువడేందుకు సుదీర్ఘ సమయం

**(నేటి ఫోకస్ న్యూస్ ప్రతేక ప్రతినిధి) జూన్ 05:**

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. మే 27న పోలింగ్ జరుగగా ఓట్ల లెక్కింపు బుధవారం నిర్వహిస్తున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని అనిశెట్టి దుప్పలపల్లి గోదాము వద్ద మొత్తం 605 పోలింగ్ కేంద్రాల్లో పోలైన ఓట్ల లెక్కింపు చేపట్టారు. 96 టేబుళ్లపై 96వేల తొలి ప్రాధాన్యత ఓట్ల కౌంటింగ్ సాగుతోంది. ఇందులో 2,800 మంది సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం నాలుగు రౌండ్సలలో తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తి కానుంది. మొత్తం 3,36,013 ఓట్లు పోలుకాగా, పోస్టల్ బ్యాలెట్స్ ఓట్లు 2139 పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న (కాంగ్రెస్), రాకేశ్ రెడ్డి (బీఆరెస్), ప్రేమేందర్ రెడ్డి (బీజేపీ) ప్రధానంగా పోటీ పడ్డారు. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి 2021 మార్చిలో జరిగిన ఎన్నికలో బీఆరెస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన జనగామ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఈ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఉప ఎన్నిక నిర్వహించారు. ఓట్ల లెక్కింపులో భాగంగా ఉదయం 8గంటల నుంచి బండిల్స్ కట్టడం ప్రారంభించి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగించారు. 3గంటల నుంచి తొలి ప్రాధాన్యత ఓట్లలో తొలి రౌండ్ ఓట్ల లెక్కింపు చేపట్టారు. అర్ధరాత్రి వరకు ఓట్ల లెక్కింపు కొనసాగవచ్చని ఎన్నికల అధికారులు భావిస్తున్నారు. తొలి ప్రాధాన్యత ఓట్లలో విజేత తేలకపోతే రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు చేయాల్సివస్తుందని, అప్పుడు ఫలితం మరింత ఆలస్యం కావచ్చంటున్నారు. తొలి ప్రాధాన్యత లెక్కింపులో తీన్మార్ మల్లన్న, రాకేశ్రెడ్డిల మధ్య ఆధిక్యత మారుతు వస్తున్నాయి.

# పొంగులేటిని కలిసిన శ్రీ గణేష్

- నియోజకవర్గానికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు త్వరగా మంజూరు చేయాలని వినతి

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 5:**

కంటోన్మెంట్ ఉప ఎన్నికలలో నియోజకవర్గ ఇన్చార్జిగా ఉంటూ, తన గెలుపుకు రెవెన్యూ, గృహ నిర్మాణాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంతో సహకరించారని, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. బుధవారం నాడు మినిస్టర్ క్వార్టర్సలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి, శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ... కంటోన్మెంట్ నియోజకవర్గానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు త్వరగా మంజూరయ్యేలా చూడాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దల నరసింహా పాల్గొన్నారు.

